నేడు బీసీల రౌండ్‌టేబుల్ సమావేశం

ఉస్మానియా యూనివర్సిటీ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఓయూలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ నేత కొమ్మనబోయిన సైదులుయాదవ్ గురువారం తెలిపారు. ఆర్ట్స్ కాలేజీలోని న్యూసెమినార్ హాలులో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

రసూల్‌పురా: సికింద్రాబాద్ డివిజనల్ మంగాపురం కాలనీ, వేణుగోపాల్ రావు నగర్, రైతు బజార్, ఆర్‌పీ నిలయం 11 కేవీ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సికింద్రాబాద్ ఏడీఈ కే. మురళికృష్ణ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రంగధాం నగర్, క్రిష్ణమ్మ ఎన్‌క్లేవ్, నాగిరెడ్డి కాలనీ పరిసర ప్రాంతాల్లో.. అదే విధంగా మధ్యాహ్నం 2. 30 గంటల నుండి సాయంత్రం 5. 30 గంటల వరకు రైతు బజార్, జీవీరెడ్డి కాలనీ, జనప్రియ కాలనీ, రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

ఓయూ విద్యార్థులపై కేసు కొట్టివేత

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థులపై 2017లో నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. ఓయూ క్యాంపస్‌లోని మానేరు హాస్టల్‌లో నిరుద్యోగి మురళీ ముదిరాజ్ ఆత్మహత్య అనంతరం జరిగిన ఆందోళన కార్యక్రమంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి, బైరు నాగరాజుగౌడ్, సయ్యద్ సలీంపాషా, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, సంజయ్, గద్దం శ్రీను, డాన్ శ్రీను, పల్స ఆంజనేయులు తదితరుల పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. ఎనిమిదేళ్ల తరువాత కేసులు కొట్టివేసినందుకు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

వన మహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి



వన మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ, ఏసీపీ గోపాలకృష్ణమూర్తి

సనత్‌నగర్: రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ పిలుపునిచ్చారు. బేగంపేట డివిజన్ పాటిగడ్డ మోడల్ మార్కెట్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విశాల్ సూదం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడల్ మార్కెట్ ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, విశాల్ సూదం, కృష్ణ, చిరంజీవి, అనీఫ్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన మార్కెట్ కమిటీ సభ్యులు



కంటోన్మెంట్: బోయిన్‌పల్లి మార్కెట్‌లో మౌలిక సదుపాయాలను మెరుగు పరచేందుకు సహకరించాలని మార్కెట్ కమిటీ సభ్యులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవేందర్ కమిటీ సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. మార్కెట్ కమిటీలలో సభ్యులకు గతంలో గుర్తింపు కార్డులు ఉండేవని, వెంటనే గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వైస్ చైర్మన్ తో పాటు కమిటీ సభ్యులకు గౌరవ వేతనాన్ని ఇవ్వాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గాంధీఆస్పత్రి: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో జరిగింది. చిలకలగూడ ఎస్ఐ రాకేష్ తెలిపిన మేరకు.. గాంధీ వెయిటింగ్ హాలులో ఓ వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నట్లు సెక్యూరిటీసిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని అతనిని అత్యవసర విభాగానికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునికి 45 ఏళ్లు ఉంటాయని, కుటుంబసభ్యులు, బంధువులు గుర్తించేందుకు మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచామని ఎస్ఐ రాకేష్ తెలిపారు.

వర్షాకాలం.. నిరంతరం అప్రమత్తం



మురుగు సమస్య తలెత్తకుండా చర్యలు..

- ప్రమాదకర మ్యాన్‌హోళ్ల విషయంలో సూచికల ఏర్పాటు..
- ఏ సమస్య తలెత్తినా 155313 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయవచ్చు
- 'సాక్షి'తో వాటర్‌వర్క్స్ డివిజన్-6 జీఎం ప్రభాకర్‌రావు



సనత్‌నగర్: వర్షాకాలం నేపథ్యంలో వరదలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ మురుగునీటి సమస్య, మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ వాటర్ వర్క్స్ అండ్ సీవరేజీబోర్డు డివిజన్-6 జనరల్ మేనేజర్ (జీఎం) ప్రభాకర్‌రావు అన్నారు. లోతైన ప్రమాదకర మ్యాన్‌హోళ్లను గుర్తించి డేంజర్ మ్యాన్ హోళ్లుగా వాహనదారులను అప్రమత్తం చేస్తూ సూచికలను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడా కూడా లోప్రెషర్ సమస్యలు తలెత్తకుండా నిరంతరాయంగా మోటార్ ఫ్రీ వాటర్ సప్లై విధానాన్ని పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవికాలం ముగిసిన కూడా ట్యాంకర్ల డిమాండ్ ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు. జలమండలి పరంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా 155313 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఇటీవల కూకట్‌పల్లి నుంచి డివిజన్-6కు బదిలీపై వచ్చిన ఆయనతో 'సాక్షి' ఇంటర్వ్యూ...

సాక్షి: డివిజన్ పరిధిలో వాటర్ లాగింగ్ పాయింట్లపై ఎలాంటి దృష్టిసారించారు?

జీఎం: వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలవకుండా ఉండేలా ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా దిశా నిర్దేశం చేశాం. వాటర్ లాగింగ్ పాయింట్లకు మేనేజర్ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి పర్యవేక్షణ చేసేలా ఏర్పాట్లు చేశాం. డివిజన్ పరిధిలో దాదాపు 10 వరకు వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించాం.

సాక్షి: వేసవి ముగిసినా వాటర్ ట్యాంకర్ల డిమాండ్ తగ్గినట్లు లేదు కదా..?

జీఎం: వర్షాలు పూర్తిస్థాయిలో పడకపోవడంతో బోర్ల రీచార్జి జరగలేదు. గత వేసవిలో ట్యాంకర్ల డిమాండ్‌తో పోలిస్తే 80 శాతం డిమాండ్ అలాగే ఉంది. ఏమాత్రం ఆలస్యం కాకుండా ఫిల్లింగ్ స్టేషన్ల నుంచి ట్యాంకర్లకు నీటిని అందిస్తున్నాం.

సాక్షి: లో ప్రెషర్ నీటి సరఫరా తలెత్తకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

జీఎం: ఎక్కడైతే లో ప్రెషర్ సమస్య ఉందో తమ దృష్టికి వచ్చిన వెంటనే ఎందుకు ఆ సమస్య తలెత్తుతుందో అన్వేషించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా మోటార్ల వినియోగంపై కూడా దృష్టిసారించాం. వేసవికాలంలో ఎలాగైతే స్పెషల్ డ్రైవ్ నిర్వహించామో అదే మాదిరిగా మోటార్లు వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూ ఎక్కడా కూడా లో ప్రెషర్ అనే సమస్య తలెత్తకుండా చూస్తున్నాం.

సాక్షి: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మ్యాన్‌హోళ్లలో డీసిల్టింగ్ పనులు ఏమేర జరిగింది?

జీఎం: మ్యాన్‌హోళ్లలో డీసిల్టింగ్ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతోంది. ఇప్పటికే 90 రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని మ్యాన్‌హోళ్లలో పూడికతీత పనులు పూర్తి చేశాం. అయితే వర్షాకాలంలో తలెత్తే వరద కారణంగా మట్టి, ఇతరత్రా వ్యర్థాలు కొట్టుకురావడం మూలంగా ఈ ప్రక్రియను మరింత వేగవంతంగా చేపడుతూ మ్యాన్‌హోళ్లు పొంగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇందుకోసం ప్రత్యేక ఎయిర్‌టెక్ మిషన్లను వినియోగిస్తున్నాం.

సాక్షి: అనుమతుల్లేకుండా తీసుకునే నల్లా కనెక్షన్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జీఎం: అనుమతులు లేకుండా నల్లా కనెక్షన్ తీసుకోవడం చట్టరీత్యా నేరం. అలాంటి కనెక్షన్లను వెంటనే తొలగిస్తున్నాం. జలమండలితో సంబంధం లేకుండా బయటి వ్యక్తులు ఎవరైనా వచ్చి నల్లా కనెక్షన్ ఇస్తానంటే ఎవరూ నమ్మవద్దు. వారు జలమండలికి చెందిన వారో కాదో చెక్ చేసుకోవాలి.

సాక్షి: నీటి వృథాను అరికట్టడంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జీఎం: ఎవరైనా నీటి వృథాకు పాల్పడితే జరిమానాలు తప్పవు. వాహనాలను పైపులతో కడగడం, ర్యాంపులను, పార్కింగ్ ఫ్లోర్లను కడుగుతూ నీటిని వృథా చేయడం చేస్తుంటారు. అలాంటి వారికి రూ.1000 జరిమానా విధిస్తున్నాం. అయినప్పటికీ యథావిధిగా నీటి వృథాకు పాల్పడితే నల్లా కనెక్షన్లను కూడా తొలగిస్తాం.

సాక్షి: ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఉచిత మంచి నీటి కనెక్షన్ కొనసాగుతుందా?

జీఎం: ఉచిత మంచినీటి పథకం యథావిధిగా కొనసాగుతోంది. వినియోగదారుడి ఆధార్ లింక్‌తో పాటు వాటర్ మీటరు పనిచేస్తూ ఉండాలి. కేవలం డొమెస్టిక్ కనెక్షన్‌దారులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఎవరైతే అర్హులు ఉన్నారో వారు కొత్తగా ఈ పథకం కింద ఆధార్ లింక్ చేసుకోవచ్చు.

సాక్షి: ప్రమాదకర మ్యాన్‌హోల్స్ విషయంలో ప్రజలను ఏవిధంగా అప్రమత్తం చేస్తున్నారు?

జీఎం: ప్రమాదకర మ్యాన్‌హోళ్లకు ఎరుపురంగు వేసి అలెర్ట్ చేస్తున్నాం. అలాగే పకడ్బందీగా గిల్స్ ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఆయా చోట్ల నీరు నిలవకుండా సాఫీగా వెళ్లేలా చూస్తున్నాం.

సాక్షి: ఎమర్జెన్సీ సమయాల్లో అదనపు సిబ్బందిని నియమించారా?

జీఎం: జలమండలి సిబ్బందితో పాటు ఎమర్జెన్సీ టీమ్‌ను కూడా ఏర్పాటుచేశాం. దీనికి అదనంగా మాన్సూన్ ఎయిర్‌టెక్ మిషన్ కూడా డివిజన్‌కు మంజూరైంది. దీనిపై కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శిక్షణ కూడా పొందారు. ఏ సమయంలోనైనా ఇది అత్యవసర పరిస్థితుల్లో వెళ్లి వరదనీరు సాఫీగా మ్యాన్‌హోళ్లలోకి వెళ్లేగా చూస్తుంది.

సాక్షి: ఏవైనా ఫిర్యాదులు చేయాలంటే ఎవరిని సంప్రదించాలి?

జీఎం: డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లినా, లో ప్రెషర్ తలెత్తినా, మంచినీటి సమస్య తలెత్తినా, లీకేజీలు ఏర్పడినా, వాటర్ ట్యాంకర్ కావాలన్నా 155313 టోల్‌ఫ్రీ నెంబర్ 24గంటలూ అందుబాటులో ఉంటుంది.

ఈఎస్ఐసీలో సర్వర్ డౌన్



ఓపీలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ల కోసం వేచి ఉన్న మహిళలు, వృద్ధులు

అమీర్‌పేట: సర్వర్ డౌన్ కారణంగా సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిచి పోయాయి. వైద్యం కోసం వచ్చిన వందలాది మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆసుపత్రిలో గురువారం అన్ని రకాల ఓపీ సేవలు అందుబాటులో ఉడటంతో ఉదయం 7 గంటల నుంచే రోగులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు క్యూలైన్లలో నిలుచున్నారు. సర్వర్ డౌన్ వల్ల ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లు జరగక పోవడంతో రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

రెండు గంటలు స్లిప్పులు ఇచ్చి కౌంటర్ల మూసివేత :

సాధారణంగా ప్రతి రోజూ ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం ద్వారా ఓపీలో స్లిప్పులు జారీ చేస్తారు. అయితే సర్వర్ గాడ్‌తో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. చేసేదేమి లేక ఉదయం11 గంటలకు ఆఫ్‌లైన్ ఓపీ స్లిప్పుల జారీ ప్రక్రియ ప్రారంభించారు. మధ్నాహ్నం ఒంటి గంట వరకు స్లిప్పులు ఇచ్చి కౌంటర్లను మూసివేయడంతో కార్మికులు ఆసుపత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాగోలా స్లిప్పులు తక్కించుకున్నా కేవలం వైద్యుడికి చూపించుకుని వెళ్లాల్సి వచ్చిందని ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోలేకపోయామని కార్మికుల పట్ల అధికారుల తీరు సరికాదని మహిళలు వాపోయారు. ఢిల్లీ నుంచే సర్వర్ డౌన్ సమస్య తలెత్తిందని,సాయంత్రం 3.30 గంటలకు సమస్య పరిష్కారమైందని అధికారులు తెలిపారు.

బోనాల జాతరకు పటిష్ట బందోబస్తు

రాంగోపాల్‌పేట్: ఈ నెల 13,14వ తేదీల్లో జరిగే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతరకు 2500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఉత్తర మండలం డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. శుక్రవారం దేవాలయ ఆవరణలో నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీతో పాటు భక్తులు, నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు తీసుకోవడంతో పాటు ఉత్సవాలకు పోలీసులకు సహకరించాలని సూచించారు. శివసత్తులు, జోగినీలు ఆదివారం మధ్యాహ్నం 1గంట నుంచి 3 గంటల వరకు అమ్మవారిని దర్శించుకోవాలన్నారు. మొత్తం 6 క్యూలైన్లు ఏర్పాటు చేశామని, బోనాలతో వచ్చే మహిళల కోసం 2 ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

రాంగోపాల్‌పేట్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు అందిస్తామని దళారులను నమ్మి మోసపోవద్దని పౌరసరఫరాల శాఖ ఏఎస్‌వో చాముండేశ్వరి అన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దళారులు ప్రజలను నమ్మిస్తున్నట్లు తెలిసిందని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులైన వారందరూ మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రాథమిక ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

బన్సీలాల్‌పేట్: ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం బోలక్‌పూర్ మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలన్నారు. వేతన సవరణ సంఘం సిఫార్సులను అమలు చేస్తూ 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు మల్లికార్జున్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ దేవదాస్, ప్రధాన కార్యదర్శి శారద, కోశాధికారి షౌరీ, బద్రి నారాయణ, మేకలమండి హెచ్‌ఎం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

గురువు దేవుడితో సమానం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



పద్మారావునగర్: విద్యాబుద్ధులతో ప్రతి ఒక్కరి జీవితాలను బంగారు మయం చేసిన గురువులు దేవుడితో సమానమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువారం పద్మారావునగర్‌లో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ తిరుపతి రావు, భరత్ భూషణ్ శంకరయ్య, డాక్టర్ సౌమ్య, వీరబాబులతో పాటు పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు, ప్రిన్సిపల్స్, టీచర్స్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. మాజీ వైస్ ఛాన్సలర్ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఆయా రంగాల్లో గొప్పగా రాణించాలని కోరారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం కన్వీనర్ టి. రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు సరళ, కొంతం దీపిక, చీర సుచిత్రశ్రీకాంత్ పాల్గొన్నారు.

3 నెలలు..50 రోబోటిక్ సర్జరీలు..



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న గురువారెడ్డి

బేగంపేట కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్ వైద్యుల ఘనత..

సనత్‌నగర్: బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్స్‌లో ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీ సర్జన్ డాక్టర్ విమలాకర్‌రెడ్డి నేతృత్వంలోని వైద్యుల బృందం మూడు నెలల వ్యవధిలోనే 50 మేజర్ రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసి వైద్య రంగంలోనే రికార్డు సృష్టించారు. ఇందులో అధునాతన శస్త్ర చికిత్సలైన ప్యాంక్రియాస్, కాలేయం, బైలరీ ట్రాక్ట్, గ్యాస్ట్రిక్ క్యాన్సర్, కాంప్లెక్స్ అబ్డోమినల్ వాల్ రీ కన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. వీటన్నింటినీ డీఏ విన్సీ రోబోటిక్ సర్జికల్ ప్లాట్‌ఫాం ద్వారా అత్యాధునిక సాంకేతికతతో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం హాస్పటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవీ గురువారెడ్డి మాట్లాడుతూ ఆర్థోపెడిక్స్ విభాగంలో కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్‌లో నాలుగు రోబోలు ఉన్న ఆర్థోపెడిక్ హాస్పటల్ ఇదొక్కటేనన్నారు. ఇప్పటివరకు పది వేలకు పైగా ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆ అనుభవంతోనే సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీలో అబ్డామినల్‌లో క్లిష్టమైన శస్త్ర చికిత్సలను రోబోటిక్ సాయంతో మూడు నెలల్లోనే 50కి పైగా శస్త్ర చికిత్సలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు.

ఆగస్టు 13న వికలాంగుల మహాగర్జన

– మంద కృష్ణమాదిగ



బన్సీలాల్‌పేట్: కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 13న ఎల్బీ స్టేడియంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో మహాగర్జనను నిర్వహిస్తున్నామని వివరించారు. వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో ఓ వైపు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రశ్నించకుండా మౌనం వహిస్తున్నాయని మంద కృష్ణమాదిగ ఆరోపించారు. పోరాటాల ద్వారానే గతంలో వికలాంగుల పెన్షన్ సాధించుకున్నామని మరో పోరాటానికి వికలాంగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీఎస్ జిల్లా ఇంచార్జీ అందే రాంబాబు, నాగభూషణం, కొల్లి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఓయూలో ఆర్ట్స్ కాలేజీ విద్యార్థుల వార్షిక క్రీడాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులకు ఈ నెల 14 నుంచి 19వ తేదీ వారకు వార్షిక క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. పోటీల్లో పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం పేర్కొన్నారు.

ఫీజుల కోసం విద్యార్థులతో ప్రామిసరీ నోట్లా...?

ఉస్మానియా యూనివర్సిటీ: రూ.6 వేల ఫీజు బకాయి కోసం విద్యార్థులతో ప్రామిసరీ నోట్లు రాయించుకోవడంపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిలా నర్సాపూర్‌లో ఓ ప్రైవేటు డిగ్రీ కాలేజీలో విద్యార్థి టీసీ కోసం దరఖాస్తు చేయగా రూ.6 వేలు చెల్లించాలని, ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల కానందున టీసీ కోసం ప్రామిసరీ రాసి ఇవ్వాలని డిమాండ్ చేయడంతో విద్యార్థి ప్రాంసరి నోట్ రాసి ఇచ్చారని లింగంగౌడ్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యమని బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ అన్నారు. రూ.46 లక్షల నిధులతో ఒకటోవార్డు పరిధిలోని పవన్ విహార్ కాలనీ, నక్కల బస్తీ, నేతాజీనగర్‌లలో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శ్రీ గణేశ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భానుక నర్మద మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.



గురువులను సన్మానిస్తున్న మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి



వేదాంత వర్ధని కళాశాలలో గురువులను పూజిస్తున్న విద్యార్థులు



చిలకలగూడలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆలయ ఛైర్మన్ నాగులూరి సాయిబాబా



బోయిన్‌పల్లి సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

బాబా నామస్మరణతో మార్మోగిన ఆలయాలు



గురువులను సన్మానిస్తున్న వెల్లాల రామ్మోహన్..



పద్మారావునగర్ శ్రీ సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే తలసాని

సనత్‌నగర్: గురుపౌర్ణమి మహోత్సవాలు గురువారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఉత్సవాలను పురస్కరించుకుని సాయి మందిరాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ ఏడాది గురు పౌర్ణమి గురువారం రోజున రావడం విశేషం. తెల్లవారుజాము నుంచే విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కాగడ హారతి, గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం, సాయిసత్యవ్రతం, విష్ణుసహస్రనామ పారాయణం వంటి కార్యక్రమాలు కొనసాగాయి. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బాబాను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఊరేగించారు. పలు విద్యా సంస్థల్లో గురువులను సన్మానించారు.



సీతాఫల్‌మండి లోని దత్తాత్రేయ ఆలయంలో కార్పొరేటర్ సామల హేమ



మైలార్‌గడ్డ సాయిబాబా ఆలయంలో..

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT COMPLEX, AT: SECUNDERABAD
O.S.NO. 575 OF 2025

BETWEEN:
1 B. Vijaya Lakshmi and Ors ...PETITIONERS/PLAINTIFFS
AND
1 The Tahsildar, Maredpally Mandal, Secunderabad
2 ALL CONCERNED ...RESPONDENTS/DEFENDANTS

TO,
All Concerned, Defendant No.2 please take notice that above named Plaintiffs have filed above suit for declaring them as legal heirs of Late Sri. B.N Pandu Ranga Rao @ B Pandu Ranga Rao S/o. B Narsaiah. The above Hon'ble Court ordered for publication against the Defendant No 2 and posted the said suit on 06-06-2025 for their appearance. If any persons having any claim or objections etc, in the above matter may appear on said date before the above Hon'ble Court at 10:30 A.M. either in person or through counsel otherwise the matter will be decided in your absence as per law.

//BY ORDER//
Sd/-B.PANDU RAJU, Advocate
C/II:12-1-608/2/1, Lalapet, Sec bad
Mobile No. [illegible]

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: SECUNDERABAD
O.S. No. 559 OF 2025

Between:
Jayshree R Puppal & Neereti Anuradha ... Plaintiff nos. 1 & 2
AND
The Sub – registrar, Bowenpally&2 others ...Defendant nos. 1- 3
To
ALL CONCERNED ...Defendant no. 3

Please take notice that the above mentioned plaintiffs have filed the suit for declaration to declare them as the legal heirs of **M.R. Vikram, M.R. Vishal and Muthyala Praveena Devi** in respect of **SCHEDULE - A Property**: Residential house bearing no. 169/C, admeasuring 42 Sq. Yds or 35.11 Sq. Mts, situated at Picket, Ramnagar, Secunderabad Cantonment, Telangana and is bounded by: **North** -House No. 168, **South** -House No.169/B,**East**-Neighbours house, **West** -Road and **SCHEDULE - B**: Life Insurance Policy with no. 601516083 dated 28.3.2004, matured on **28.3.2024** (Insurer - **M.R. Vikram**, Nominee - Muthyala Praveena Devi - Both are deceased). The said case is posted for your appearance on **31.7.2025**. You shall appear in the Court on **31.7.2025** at **10.30 am** with relevant documents, either in person or through an advocate, failing which the matter will be heard and decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
Sd/-VINOD PASALA
(Advocate)
1006, Fortune Heights, Madinaguda
Miyapur, Hyderabad - 49.Ph: +91 9849847887

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE :: AT SECUNDERABAD
OS NO. 648 / 2021

Between:
State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager ...Plaintiff
And
Mr. MB Ramu and another ... Defendants
To
1) Mr. MB Ramu S/o Late Balaraj, R/o 3-3-184/B, Contonment Quarters, Picket, Secunderabad, Hyderabad -26.
And also at: H.No. 6-5-167/1, Bhoiguda, Secunderabad - 500003.
O/o. Public Health Worker The Deputy Commissioner Cir. 18A, GHMC, Secunderabad.
2) Mr. Mallesh Dasari S/o D. Balaiah, R/o 5-170/B, Ranigunj, Secunderabad-500 003
O/o. Public Health Worker, The Deputy Commissioner Cir. 18A, GHMC, Secunderabad.

Please take notice that the above named plaintiff instituted the above suit against you both as Defendants for recovery of **Rs.3,09,535-00 Ps** You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **22-08-2025 at 10.30 AM.** In default of your appearance the suit will be heard and decided in your absence.

//By order of the Court.//
D.K. Lakshmi Kumari,
Advocate, Flat no.304, Manikanta Paradise Apart, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad-39.
Counsel for the Plaintif

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE :: AT SECUNDERABAD
OS NO. 518 / 2021

Between:
State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager ...Plaintiff
And
Mr. Parre Bhupal and another ...Defendants
To
1) Mr. Parre Bhupal S/o. Bixpathi, R/o 2-75, Naginenipally, Bommalaramaram, Yadhadri Bhonigir, Pincode- 508126.
O/o. TSRTC, Ranigunj-I Depo, Hyderabad- 500 003.
2) Mr. Pasnoori Venkanna S/o. Ramulu, R/o 3-29, Mallikarjuna nagar, Medipally, Medchal District.
And also at: 5-22, Reddygudem, Mootakondur, Yadhadri, Bhonigir- 508111.
O/o. TSRTC, Ranigunj-I Depo, Hyderabad- 500 003 .

Please take notice that the above named plaintiff instituted the above suit against you both as Defendants for recovery of Rs. 3,73,622-00 Ps You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **18-09-2025 at 10.30 AM.** In default of your appearance the suit will be heard and decided in your absence.

//By order of the Court.//
D.K. Lakshmi Kumari,
Advocate, Flat no.304, Manikanta Paradise Apart, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad-39.
Counsel for the Plaintif